# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# పరలోకము మరియు భూమి ఐక్యపర్చబడెను

## ఫిలిప్పీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలో యేసును గూర్చి నేర్చుకొనుడి

### మొదటి త్రైమాసం-2026



**జనవరి, ఫిబ్రవరి, మార్చి -2026**


గ్రంథకర్త

**క్లింటన్ వాహ్ లెన్**

అనువాదం

**చింతా ప్రకాష్**

13వ పాఠం మార్చి 21-27

# దేవుడు నీవేమి చేయవలెనని కోరుచున్నాడో దానిని చేయుము

## సబ్బాతు మధ్యాహ్నము మార్చి 21

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : కొలొస్స 4:7-9; కొలొస్స 4:10,11; కొలొస్స 4:12,13; కొలస్సి 4:14,15.**

**కంఠతవచనం: "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" (1థెస్సలో 5:18).**

కొలొస్సయిలో ఉన్న సంఘమునకు పౌలు వ్రాసిన పత్రిక యొక్క అంతిమ భాగమును మనము ఈ వారము అధ్యయనము చేయబోవుచున్నాము. మనము పౌలుతో కలిసి సువార్త పరిచర్య చేసిన పని వారిని గూర్చి ఎక్కువగా తెలుసుకొనబోవుచున్నాము. పౌలు మొదటగా బర్నబాసుతోను అటు తరువాత సిలాసుతోను కలిసి పనిచేసినట్లు అపొస్తలులకార్యముల గ్రంథము చూపించుచున్నది. ఇంకా అపొ కార్యముల గ్రంథము పౌలు యేసును గూర్చి బోధించుచు ఆయన చేసిన మూడు శుభవార్త దండయాత్రల వివరములను అపొస్తలుల కార్యముల గ్రంథము మనతో పంచుకొనుచున్నది.

ఈ వారము మనము శుభవార్తను బోధించుటకు పౌలు యొక్క ప్రణాళికను గూర్చి తెలుసుకొనబోవుచున్నాము. పౌలు యొక్క ప్రణాళిక ప్రకారము, రోమా సామ్రాజ్యములోని ముఖ్య పట్టణాలలో యేసును గూర్చిన శుభవార్తను బోధించాలని తీర్మానించుకున్నాడు. బైబిలు బోధకులుగా కొంతమంది పనివారిని తర్ఫీదు చేయుటకు కూడా నిశ్చయించుకున్నాడు. పౌలు తాను స్వయముగా శుభవార్తను బోధించుటకు దర్శించలేని పెద్ద మరియు చిన్న పట్టణాలకు ఆయన ఎన్నిక చేసుకొనిన బైబిలు బోధకులను పంపించెను. కొలొస్సయులకు, లవొదికయు మరియు హిరాపొలిన్ అనబడిన పట్టణాలకు వారు వెళ్ళి శుభవార్తను ప్రకటించిరి.

పౌలు ఏ ప్రాంతానికి ప్రయాణించినను ఆయన ఎల్లప్పుడూ ఆయా ప్రాంతపు ప్రజలను అక్కడున్న క్రైస్తవ సంఘాలతో జత చేసేవాడు. ప్రజలు కలిసి పనిచేయాలని గ్రహించాడు. యూదులు మరియు యూదేతరులు, పురుషులు మరియు స్త్రీలు, సభ్యులు అందరు బైబిలు బోధకులు అనబడే పనివారితో కలిసి పనిచేసారు. (సువార్తను ప్రకటించారు) బైబిలు బోధకులుగా ఎన్నిక చేయబడిన పని వారి జాబితా ఇక్కడ పేర్కొనడం జరిగింది. టైకికసు, అరిస్టార్కస్, జస్టస్, ఎపఫ్రాస్, లూకా మరియు నింఫా అనువారు పనిచేసారు.

కొలొస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క చివరి భాగములో పౌలు లవొదికయా సంఘమునకు ఒక పత్రికను వ్రాసినట్లు మనము తెలుసుకొనగలము. అయితే లవొదికయ పట్టణములోని క్రైస్తవ సంఘమునకు పౌలు వ్రాసిన పత్రిక వారికి చేరిన దాఖాలు లేవు. కొలొస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క చివరి వచనములలో పౌలు చాలా సమాచారమును పొందుపరచెను. ఆర్కిపస్ అనే ఒక వ్యక్తికి కొన్ని సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. క్రైస్తవ సంఘములు బలపడునట్లు పౌలు తన శక్తికొలది ప్రయాసపడెను.

–మార్చి 28, సబ్బాతుదినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **మార్చి 22**

## శుభవార్తను ప్రకటించే విషయములో పాఠములు (కొలొస్స 4:7-9)

'యేసును గూర్చిన శుభవర్తమానమును ప్రకటించే విషయములో మనము ఎక్కువగా పౌలు యొద్ద నుండి నేర్చుకోవాలి. పౌలు సుమారు 13,400 మైళ్ళు దూరము ప్రయాణించెను. పౌలు ఇంత దూరము కాలినడక మీదే ప్రయాణించుటనే విషయము చాలా ఆసక్తిని కలిగిస్తుంది. పౌలు ఈవిధముగా సువార్త దండయాత్రలు చేయుటయే గాక, ఆయన కొంత కాలము చెరసాలలో కూడా బంధింపబడెను.

పౌలు ఎక్కువ సమయము కొరింథి మరియు ఎఫెసి వంటి పట్టణాలలో తన సమయమును గడిపెను. ఈ పట్టణాలన్నియు పెద్దపెద్ద వ్యాపార కేంద్రములు. ఇటువంటి పెద్ద పట్టణముల నుండి పౌలు బైబిలు బోధకులను చిన్నచిన్న పట్టణాలకు పంపేవాడు. అక్కడ ఆ బైబిలు బోధకులు లేక పనివారు యేసును గూర్చిన శుభవార్తను ప్రకటించేవారు. పౌలు స్థాపించిన సంఘములను కూడా సమయము చిక్కినప్పుడెల్లా వాటిని దర్శించేవాడు. ఈ క్రైస్తవ సంఘాలలో నూతనముగా సభ్యులైన వారి విశ్వాసమును బలపరచేందుకు పౌలు ఇష్టపడేవాడు. పౌలు స్వయముగా క్రైస్తవ సంఘములను దర్శించలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆయన వారికి పత్రికలు వ్రాసేవాడు. ఈ విధముగా క్రైస్తవ సంఘ సభ్యులు వారి యెడల పౌలు జాగ్రత్తలు తీసుకునే వాడనియు, వారిని జ్ఞాపకము చేసుకుంటున్నాడని తెలుసుకొని ఆనందించేవారు.

కొలొస్స 4:7-9 చదువుడి. మరియు ఎఫెసి 6:21తో పోల్చి చూడుడి. తుకికును గూర్చి ఈ వాక్యములలో పౌలు ఏమి చెప్పుచున్నాడు? కొలొస్సయి పట్టణానికి తుకికు మరియు ఒనేసీమును పౌలు పంపించుటలో గల కారణములు ఏమిటి?

కొలొస్సయులతో తుకికు మరియు ఒనేసీము ఏ వర్తమానమును పంచుకున్నారో మనకు తెలియదు. పౌలు యొక్క మాటలను బట్టి కొలొస్స యులకు ఒక నిరీక్షణ కలుగజేసే విధముగా వారిరువురు మాట్లాడియుంటారని తెలుస్తున్నది (కొలొస్స 4:7-9) బహుశః పౌలు చెరసాలతో బంధింపబడియున్నాడనే వర్తమానమును వారు పంచుకొని యుండవచ్చు. ఆవిధముగా పౌలుకును, సంఘములకును మధ్య సంభాషణ కొనసాగించుట చాలా ప్రాముఖ్యమైన విషయము. పౌలు యొక్క పత్రికలు క్రైస్తవ సంఘ సభ్యులను జత చేయుటకు సహాయపడెడివి.

తుకికు అనే పేరుకు "ఒక అదృష్టమైన అవకాశము" అనే భావము ఉన్నది. పౌలు తుకికును నమ్మెను. తుకికు ఒక విధేయత కలిగిన బోధకుడును మరియు పనివాడు అని పౌలు అతడిని గూర్చి మాట్లాడెను. ఆసియానుండి తుకికును మరియు వేరొక మనిషిని పౌలు ఎన్నిక చేసెను (అపో.కా. 20:4) వారిరువురు పౌలుతో కలిసి యెరూషలేమునకు ప్రయాణించిరి. పౌలు మరియు ఆ ఇరువురు మనుష్యులు యెరూషలేములో ఉన్న పేద క్రైస్తవులకు సహాయపడే విధముగా కొన్ని కానుకలను తెచ్చిరి. పౌలు రెండవసారి రోములోని చెరసాలలో బంధింపబడినప్పుడు, తుకికు అతని వెంట ఉండెను. అంతట పౌలు తుకికును ఎఫెసు పట్టణానికి పంపించి, అక్కడున్న క్రైస్తవ సంఘమునకు సహాయపడులాగున పనిచేయమని పంపించెను (2తిమోతి 4:12) పౌలు తుకికును క్రేతులో ఉన్న తీతు యొద్దకు పంపించాలని తలంచెను (తీతు 3:12) ఒనేసీము కూడా తుకికు వెంబడి ప్రయాణించెను. పౌలును రోములో కలుసుకున్నప్పుడు ఒనేసీము క్రైస్తవుడుగా మారెను (1వ పాఠము చదువుడి) ఒనేసీము విధేయత కలిగిన క్రైస్తవుడు అని పౌలు చెప్పాడు.

**కొలొస్సయులో ఉన్న క్రైస్తవుల జీవితాలు ఏవిధంగా ఉన్నవనే విషయాన్ని తెలుసుకోవాలని పౌలు కోరెను. ఒక వర్తమానముతో ఎవరినైనా ఒకరిని కొలొస్సయులో ఉన్న సంఘము పౌలు యొద్దకు పంపించి యుండవలసింది. ఈ విధముగా పౌలు తన ప్రేమను క్రైస్తవులతో పంచుకొని యేసునందు వారి విశ్వాసము బలపడులాగున వారికి సహాయముగా నిలిచెను.**

**సోమవారం** **మార్చి 23**

## అందరూ కలిసి జీవించాలి (కొలొస్స 4:10,11)

నేడు మనకు ఇంటర్నెట్, ఫోనులు మరియు కంప్యూటర్లు ఉన్నవి. అవి మనము ఒకరితో ఒకరము మాట్లాడుకొనుటకు సంబంధము కలిగియుండుటకు సహాయపడుచున్నవి. పౌలు జీవించిన కాలములో ఆయా ప్రాంతములలో ఉన్న ప్రాంతీయ క్రైస్తవ సంఘ సభ్యులు

అందరూ కలిసి ఒక పెద్ద విభాగమునకు చెందినవారనే భావము వారిలో కల్పించుటకు పౌలు ఏవిధముగా సహాయపడినాడో మన ఊహకు అందని విషయముగానే ఉంటుంది.

ఆయా ప్రాంతీయ క్రైస్తవ సంఘాలకు పౌలు బైబిలు బోధకులను పంపించెను. పౌలు యొద్ద నుండి ఆ బైబిలు బోధకులు సమాచారమును వారికి తీసుకొని వెళ్ళేవారు. మరల తిరిగి బైబిలు బోధకులు ఆయా ప్రాంతీయ సంఘముల యొక్క సమాచారమును పౌలుకు తీసుకొని వెళ్ళెడివారు. (కొలొస్స 4:7-9) క్రైస్తవులైన వారు ఒకరితో ఒకరు జత చేయబడి ఉండే విధముగా వారిని ప్రోత్సహించుటకు ఇంకా ఇతర మార్గములను ఉపయోగించెను. ఎటువంటి కుశల ప్రశ్నలను పౌలు వారిని అడిగేవారు? ఆ కుశల ప్రశ్నలలో ఉండే వర్తమానము ఏమిటి? కొలొస్స 4:10, 11 జవాబు కొరకు చదువుడి.

శుభవచనములతో, పౌలు సంఘములో ఉన్న సభ్యులందరిని ఒకటిగా జత చేసి సమాధానముతో జీవించే విధముగా వారికి సహాయపడేవి. పౌలు తన తోటి సువార్త బోధకుల సమాచారమును ఆయన సంఘ సభ్యులతో పంచుకొనేవాడు. ఈ వాక్యముల ద్వారా మార్కు బర్నబా యొక్క బంధువని మనము గ్రహించగలము. మార్కు బహుశః కొలొస్సయుల సంఘమునకు వెళ్ళి యుండవచ్చును. మార్కు ఆయా ప్రాంతములకు ప్రయాణమై వెళ్ళే విధముగా పౌలు ఏర్పాటు చేసేవాడు. అరిష్టోకస్ పౌలుతో కూడా చెరసాలలో ఉన్నాడు. వారిరువురు కూడా యేసు సైనికులుగా ఉన్నారు. వారు దేవుని యొక్క యుద్ధ కవచములను ధరించిరి అవి దుస్తులవలెనె ఉండెడివి (ఎఫెసి 6:10,11) సాతాను సంకెళ్ళ నుండి ప్రజలను తప్పించుటకు పౌలు మరియు అరిష్టార్కస్ పనిచేసి సహాయపడిరి. అంతట వారిని దేవుని రాజ్యము కొరకు పనిచేయమని వారికి బోధించెను (2తిమోతి 2:1-4) పౌలు జస్టుసును మెచ్చుకొనుచున్నాడు. అతడు నమ్మదగిన దేవుని పనివాడు. యేసును గూర్చి వారు ఆయనకు బోధించిరి.

అరిష్టార్కస్, మార్కు మరియు జస్టస్ అనువారు యూదయ క్రైస్తవులు అని పౌలు చెప్పుచున్నాడు. వీరు కాకుండా పౌలు మరొక ముగ్గురు యూదులు కాని క్రైస్తవులైన ఎపఫ్రాస్ లూకా మరియు దెమయు అను వారిని గూర్చి మాట్లాడెను (కొలొస్స 4:12-14) అవును యూదుల నుండి క్రైస్తవులైన వారికి, అన్య ప్రజల నుండి అనగా యూదులు కానటువంటి వారి నుండి క్రైస్తవులైన వారికిని మధ్య క్రైస్తవ సంఘములో బేదాభిప్రాయములు వచ్చెను. అయితే ఈరెండు వర్గములకు చెందిన క్రైస్తవులు సహనముతో మెలగవలెనని పౌలు వారికి బోధించెను. అయితే చాలా మంది యూదయ క్రైస్తవులు పౌలుతో సువార్త పరిచర్యలో పాల్గొననందున పౌలు విచారించెను. ఆ సమయములో జాన్ మార్కు పౌలుతో కలిసి

పనిచేయుచున్నాడు. కొన్ని సంవత్సరముల క్రితము శుభవార్తను ప్రచురించే మొదటి ప్రయాణములో పౌలు బర్నబాను విడిచి జాన్ మార్కు వెళ్ళిపోయెను (అపో.కా. 13:13) అయితే ఇప్పుడు మరల పౌలు జాన్ మార్కును చాలా బలముగా నమ్ముచున్నాడు. పౌలుకు జాన్ మార్కు కొంత నిరీక్షణను కలుగజేసెను (అపో.కా. 15:36-40).

**దేవుని సంఘములో సమాధానము నాశనము చేయాలని సాతానుడు పనిచేస్తూ ఉంటాడు. మన క్రైస్తవ సంఘము ప్రపంచ వ్యాప్తముగా ఎదుగుచూ విస్తరించుచుండగ అది తరచుగా అనేక రీతులలో మార్పులు చెందుతూ ఉంటుంది. అట్టి మార్పులు సంభవించిన సమయములలో సాతానుడు క్రైస్తవ సంఘముపై దాడులు నిర్వహించి మన మందరము గాయపడు విధముగా సంఘము యొక్క సమాధానమును పాడు చేయుటకు ప్రయత్నిస్తూ సాతానుడు పనిచేస్తాడు.**

**మంగళవారం** **మార్చి 24**

## యేసునందు పరిపూర్ణులుగాను మరియు సంపూర్ణులుగా నిలుచుట (కొలొస్స 4:12,13)

పౌలు యొక్క జీవితమునకు మరియు దేవుని యొక్క పని కొరకు ఆయనకు ఒక ప్రణాళిక ఉన్నది (ఫిలిప్పి 3:13,14 చదువుడి). పౌలు వెంబడి ఉండే బైబిలు బోధకులకు, యేసును వెంబడించే వారికి కూడా అదే ప్రణాళిక ఉన్నది. యేసును గూర్చిన శుభవార్త రోమా రాజ్యములోను మరియు ఇతర ప్రాంతములలోను ప్రచురించాలి మరియు ఆ పనిని త్వరితముగా చేయాలనే ప్రణాళిక వారికున్నది (కొలొస్స 1:23) నేడు కూడా మనము అదే ఉత్సాహముతోను, శక్తితోను అదే పనిని చేయవలసి యున్నది.

**కొలొస్స 4:12,13 చదువుడి. ఈ వాక్యాలలో మనము చదువుచున్న ప్రణాళిక ఏమిటి? పౌలు ఏవిధముగా ఈ ప్రణాళికను నెరవేర్చనైయున్నాడు?**

మనము ముందుగానే ఒక పాఠములో చూచినట్లు ఎపఫ్రా శుభవార్తను పంచుకొనుటకు కొలొస్సయి పట్టణమునకు వెళ్ళియుంటాడు. అతడు దాని చుట్టు ప్రక్కలున్న లవొదికయ, హిరాపోలీ పట్టణాలకు కూడా ప్రయాణించి యుంటాడు (1వ పాఠమును చదువుడి) ఎపఫ్రా యొక్క శుభవచనములు మరియు ప్రార్థనలు ఆ పట్టణాలలో ఉన్న క్రైస్తవ సంఘములు నిరీక్షణతో నిలబడి ఉంటాయి. పౌలు ఈ సంఘములకు వివరిస్తూ ఎపఫ్రా ప్రార్థిస్తూ విశ్వాసులైన మీరు బలముగాను, స్థిరులుగాను క్రైస్తవ విశ్వాసములో నిలబడాలని ఎపఫ్రా ప్రార్థించుచున్నాడు" (కొలొస్స 4:12) దేవుడు మిమ్ములను ఏమి చేయాలని కోరుచున్నాడో దానిని మీరు పూర్తిగా గ్రహించి దాని ప్రకారము చేయుదురని ఎపఫ్రా ప్రార్థించెను (4:12).

అతడు చేసిన ప్రార్ధనను కొంచెము పరిశీలనగా చూచి అందులో ఉన్న వేర్వేరు భాగములను గుర్తించుట మంచిది.

**"నిలకడగా ఉండుడి" :** మన విశ్వాసము విషయములో స్థిరముగా నిలువవలెను అని ఈ మాటల యొక్క అర్ధము. మనము బైబిలును సత్యమును కనుగొనిదానిని నమ్మినపుడు మాత్రమే మనము స్థిరముగా ఉండగలము. యేసును గూర్చిన శుభవార్తను నమ్మవలెను (కొలొస్స 1:23). "నిలకడగా ఉండు" అనే మాటను పౌలు అనేకమారులు ఉపయోగించెను. అనగా విశ్వాసులు సాతాను యొక్క మోసాలను తిప్పి కొట్టగలిగే విధముగా వారు పోరాడవలసి యున్నదని ఆయన భావము. (ఎఫెసి 6:11) "అటు తరువాత దేవుని యొక్క యుద్ధ కవచమును, మన వస్త్రాలవలె ధరించవలెను. అప్పుడు సాతానును, మరియు దుర్మార్గపు దూతలను ఎదిరించుటకు బలముగా నిలువబడగలుగుదుము" (ఎఫెసి 6:10-18; 2తిమోతి 2:19తో పోల్చి చూడుము).

**సంపూర్ణులుగా ఉండుడి :** అనగా "దేవుని యొక్క పవిత్రమైన ప్రేమను చూపించుట" అని అర్ధము. అదే ప్రేమ, మనలను రక్షించుటకు యేసును సిలువ మీదికి పంపించెను (మత్తయి 5:44,48)

**పరిపూర్ణముగా గ్రహించుడి :** మనము తెలుసుకొనే విషయాన్ని సంపూర్ణముగా తెలుసుకోవాలని దేవుని ఉద్దేశమైయున్నది. దేవుడు తన వాగ్దానములను తప్పనిసరిగా నెరవేర్చునని అబ్రహాము పరిపూర్ణముగా నమ్మెను. (రోమా 4:21) యేసుని గూర్చిన శుభవార్తను ప్రచురించుటకు దేవుడు పౌలును బలముగా సిద్దము చేసెను (2తిమోతి 4:17).

**"దేవుడు నీవు చేయాలని కోరే దాని విషయమై సమస్తము తెలుసుకోవాలి" కొలొస్సయులు వారి జీవితాలను గూర్చి వారికున్న ప్రణాళికను పూర్తిగా అవగాహన చేసుకోవాలని పౌలు మరియు ఎపఫ్రా కోరియున్నారని ఈ మాటలు చూపిస్తున్నాయి. అప్పుడు వారు దేవునిని ఘనపరచి ప్రతి విషయములోను ఆయనను సంతోషపరచుదురు (కొలొస్స 1:9,10).**

**బుధవారం** **మార్చి 25**

## దేవుని కొరకు జీవించుట (కొలొస్స 4:14,15)

**కొలొస్స 4:14,15 మరియు 2తిమోతి 4:10,11 చదువుడి. ఏవిధముగా దెమోయికి వేరుగా లూకా ఉన్నాడు? ఎందువలన అతడు వేరుగా ఉన్నాడు?**

"దేవునిని ఎరుగునటువంటి ప్రజలు వలె ఉండవద్దు" అని యోహాను మనకు సెలవిచ్చుచున్నాడు. ఈ లోకమునకు చెందిన చెడు విషయాలను ప్రేమించవద్దు. ఎవరైనా

ఆ విషయాలను ప్రేమించిన యెడల తండ్రియైన దేవునిపై ప్రేమ లేదని, వారి జీవితములో ఉన్న ఈ లోక సంబంధమైన విషయాలు చూపిస్తాయి (1యోహాను 2:15) యేసు యెడల లూకాకు ఉన్న ప్రేమను బట్టి పౌలు యొక్క జీవితము చివరి వరకు లూకా తన విధేయతను చూపించెను. అయితే దెమోయి ఆవిధముగా లేడు. దెమోయి పరలోక సంబంధమైన విషయాలకన్నా ఈ లోక సంబంధమైన విషయాలపై తన ప్రేమను చూపించాడు.

ఈ క్రింది వాక్యములను చదువుడి. యేసు యొక్క రెండవ రాకడ కొరకు ఎదురు చూచుచున్న మనకు ఈ వాక్యాలు ఇచ్చే సలహాలు ఏమిటి?

1. మార్కు 13: 32–37 ..........................................................

2. తీతు 2:11–14 ..........................................................

3. 2పేతురు 3:10–14 ..........................................................

"ప్రతి విషయములోను జాగ్రత్తగా కనిపెట్టుకొనియుండవలెనని యేసు మరియు ఆయనను వెంబడించిన వారు మనకు తరచుగ హెచ్చరిస్తూ ఉంటారు. యేసు యొక్క రెండవ రాకడ కొరకు మనము ఎల్లవేళల సిద్ధముగా ఉండాలి. అప్పుడు మనము అనుకొనని రీతిగా ఆశ్చర్యము చెందము. విచారమేమిటంటే యేసును వెంబడించిన వారి వలెనే, చాలా మంది ప్రజలు ఉంటారు. యేసు వారికి కనిపెట్టుకొని ప్రార్థించుడి" అని చెప్పెను (మార్కు 14:38). అయితే దేవుడు ఏమి చేయమని చెప్పెనో ఆవిధముగా చేయుటకు ఎక్కువమంది ప్రజల ఆయన రాకడకు సిద్ధపడరు. ఎవరి కొరకు లేక దేనికొరకు నీ హృదయమున్నది? మనము యేసు యొక్క రెండవ రాకడకు సిద్ధముగా ఉన్నామా? లేమా? అనే ప్రశ్నకు మనమిచ్చే జవాబును బట్టి తెలుస్తుంది. మనము ఇద్దరు యజమానులను సేవించలేము. యేసును వెంబడిస్తామా లేక సాతానును వెంబడిస్తామా అని మనము ఎన్నిక చేసుకొనవలెను.

లవొదికయ క్రైస్తవ సంఘమునకు యేసు యొక్క వర్తమానములో యేసు రాకడకు సిద్ధముగా ఉండాలంటే మనమేమి చేయాలో ఆయన చెప్పుచున్నాడు. (ప్రకటన 3:14–22).

మొదటగా మనము పాపములను ఒప్పుకొనాలి. రెండవదిగా మన హృదయములను తెరచి, యేసుకు సమర్పించుకోవాలి. మన జీవితముల మీద యేసుకు మన పూర్తి స్వాధీనమునివ్వాలి. మూడవదిగా విశ్వాసము కొరకు, ప్రేమ కొరకు యేసును వేడుకొనాలి. కొలిమిలో కరగబెట్టగా వచ్చే స్వచ్ఛమైన బంగారము వలె ఈ విశ్వాసము, ప్రేమ ఉంటుంది. మనము బంగారమును అధిక ఉష్ణోగ్రతలో వేడి చేస్తే దానిలో ఉన్న మలినములన్నియు తొలగించబడును. అప్పుడు ఆ బంగారము పరిపూర్ణముగా ఉంటుంది. మన జీవితాలలో ఎదురయ్యే శ్రమలు, శోధనలకు చిహ్నముగా ఉన్నది. పాపమునకు వ్యతిరేకముగా మనము

చేసే పోరాటములలో విజయమును సాధించుటకు ఈ శోధనలు సహాయపడును. మన హృదయములో నుండి ఆ శోధనలను తీసివేసుకొనుటకు కూడా సహాయపడును.

## గురువారం మార్చి 26

## లవొదికయ సంఘమునకు ఒక వర్తమానము (కొలొస్స 4:16-18)

**కొలొస్స 4:16-18 చదివి దానిని కొలస్సి 2:1-3తో పోల్చుడి. ప్రకటన 3:14-22లో లవొదికయకు యేసు ఇచ్చిన వర్తమానమును గురించి మరికొంత ఆలోచన చేయుడి. నిన్నటి దిన పాఠమును మరొకసారి చదవండి. కొలొస్సయి సంఘమునకు వ్రాసిన పత్రికను లవొదికయ సంఘమునకు చదివి వినిపించమని పౌలు కోరెను. ఈ రెండు సంఘాలకు పౌలు ఇచ్చిన సలహా ఎందుచేత ప్రాముఖ్యమైనది?**

దేవుని ప్రజల యొక్క చరిత్రలో అవే సమస్యలు మరలా మరలా సంభవించినవి. అబద్ద దేవతలను పూజింపకూడదని ఇశ్రాయేలు ప్రవక్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రవక్తలు అనగా దేవుని యొక్క ప్రత్యేక వర్తమానికులు. ఇక ఎన్నటికి ఆలస్యము కాకుండా ఇశ్రాయేలీయులు వారి పాపములను ఒప్పుకొని అబద్ద దేవతలను పూజించుటకు మానివేయమని ప్రవక్తలు గుర్తు చేస్తూనే ఉన్నారు. దేవునిని క్షమాపణ కొరకు అడగమని యెషయా ఇశ్రాయేలు ప్రజలకు చెప్పెను. (యెషయా 1:21; యెషయా 1:16-20) బాప్తిస్మమిచ్చు యోహాను (మత్తయి 3:2; 8-10). మరియు యేసు (మత్తయి 4:17; మత్తయి 12:33-37) ఆ ఇరువురు కూడా పాపము చేయుట మాని దేవునిని సేవించుడి అని ఇశ్రాయేలీయులకు బోధించెను. యేసును వెంబడించిన వారు కూడా అదే వర్తమానమును వారికి బోధించిరి (అపొ.కా. 2:38; అపొ.కా. 3:19; అపొ.కా. 17:30; 2కొరింథి 7:9,10).

**ఈ క్రింది వాక్యాలను పోల్చి చదువుడి. యెషయా 60:1-3తో ప్రకటన 18:1-4; మరియు యెషయా 62:1-5తో ప్రకటన 19:7,8. ఈ రెండు గ్రంథాలలోని వర్తమానముల మధ్య ఉన్న సమానమైన విషయాలు ఏమిటి?**

దేవుడు పరలోకమును మరియు భూమిని జత చేయును. ప్రపంచ వ్యాప్తముగా మంచి చెడుల మధ్య జరుగుచున్న సంఘర్షణను బట్టి దేవుడు ఈ పనిని వేరువేరు భాగములుగా చేయవలసి యున్నది.

**1. సిలువ :** కల్వరి యొద్ద, సాతానుడు అతనిని వెంబడించిన దూతలు ఓడిపోయారు. (1యోహాను 12:31).

**2. పరలోకములో యేసు మన కొరకు పనిచేయుచున్నాడు :** యేసు పరలోకములో

మన ప్రధాన యాజకుడుగా లేక ఉన్నతమైన మత నాయకుడుగా పనిచేయుచున్నాడు. మనకు సహాయము కొరకు యేసు దేవుని యొద్దకు వెళ్ళును. నీవు దేవునిని సేవించుటకు అవసరమైన ప్రతి మంచి విషయమును దేవుడు నీకు అనుగ్రహించును (హెబ్రీ 13:21).

**3. పరలోకములో వెయ్యేండ్లు (1000 సం॥లు) యేసు యొక్క రెండవ రాకడ :** తరువాత మనము పరలోకములో వెయ్యి సంవత్సరాలు జీవించబోవుచున్నాము. ఆ సమయములో న్యాయాధిపతిగా దేవుని యొక్క పనిని గురించి మనకున్న ప్రశ్నలన్నింటికి యేసు సమాధానమును ఇస్తాడు. ఆ వెయ్యేండ్లు గతించిన తరువాత పాపము మరియు పాపులందరు నిత్యాగ్ని గుండములో నాశనము చేయబడుదురు. ఆ అగ్ని భూమినంతటిని పరిశుభ్రము చేయును (ప్రకటన 21:8).

**4. పాపము యొక్క అంతము :** పాపము నాశనము చేయబడినప్పుడు అటు తరువాత దేవుడు పరలోకమును మరియు భూమిని ఏకము చేయును లేక జత చేయును.

**శుక్రవారం** **మార్చి 27**

## అదనపు అధ్యయనం

“మన జీవితములను యేసుకు సమర్పించుకున్నపుడు, ఈ భూమి మీదున్న ఒక బలమైన కోటగా మనలను తయారు చేయును. ఈ కోట ఆయన స్వాధీనములో ఉండును. మరెవ్వరికి దాని మీద అధికారముండదు. ఈ భూమి మీదున్న ప్రజలు దేవునితో ఎల్లప్పుడు యుద్ధము చేయుచున్నారు. సంపూర్ణముగా మన జీవితాలను యేసుకు సమర్పించుకొనినపుడు సాతానుడు మనలను నాశనము చేయలేడు. అందుచేత యేసు ఆయన స్వాధీనములో ఉంచుకొనునట్లు మనము ఆయనను అనుమతించవలెను. రెండు శక్తులు ఈ భూమి వాటి స్వాధనములో పెట్టుకొనెను. ఈ రెండింటిలో ఏదో ఒక శక్తికి మన ఆరాధన చెల్లించునట్లు ఎన్నుకొనవలెను. అయితే మనము సాతానును సేవించుటకు ఎన్నుకొనము. అయితే అతని స్వాధీనములోనికి ఏదో విధంగా మనము వెళ్ళిపోయే అవకాశమున్నది. మనము గనుక యేసుని సేవించని యెడల ఆ విధముగా తీర్మానించుకున్నట్లయితే అట్టి జీవితము సాతాను యొక్క స్వాధీనములోనికి వెళ్ళిపోతుంది. దేవుని దూతలతోను దేవునితోను పనిచేయనపుడు సాతానుడు మన హృదయాలను తన స్వాధీనములోనికి తీసుకుంటాడు. అపుడు మన హృదయాలను తన గృహముగా సాతాను చేసుకుంటాడు. సాతానుడు కాదు, యేసు మన హృదయములలో జీవించాలి. దుర్మార్గమునకు వ్యతిరేకముగా, క్షేమముగా ఉండాలంటే మన హృదయాలలో యేసు జీవితము మాత్రమే మనకు క్షేమమును అనుగ్రహించును. ఆయన యొక్క పరిశుద్ధమైన, విధేయతతో కూడిన జీవితము మీద మనకు విశ్వాసమున్నపుడు మన

హృదయాలలో ఆయన జీవిస్తాడు. అందుచేత మనము దేవునితో జత చేయబడి ఉండాలి. దేవునితో ఇటువంటి సంబంధము ఉన్నపుడు మాత్రమే మన పాపమునకు మరియు స్వార్ధమునకు వ్యతిరేకముగా పోరాడుటకు నిరీక్షణ ఉంటుంది. ఒక సమయము కొరకు మనలో ఉన్న చెడు అలవాట్లను విడిచి పెట్టవచ్చును. కొంత సమయము మట్టుకు సాతానును మనము విడిచి పెట్టవచ్చును. అయితే దేవునితో సజీవ సంబంధము లేని యెడల సాతానుడు మన జీవితాలను తన స్వాధీనములోనికి తీసుకుంటాడు. ప్రతి క్షణము సంపూర్ణముగా మన హృదయాలను దేవునికి సమర్పించుకొని ఆయనతో జత చేయబడాలి. వ్యక్తిగత బాంధవ్యమును యేసుతో కలిగి యుండాలి. అన్ని సమయాలలో యేసుతో సంభాషిస్తూ ఉండాలి. ఆవిధంగా చేయకపోతే సాతానుడు మన జీవితాలను స్వాధీనపర్చుకుంటాడు. అపుడు సాతానుడు ఏమి చేయమంటే దానిని వాడి ఇష్ట ప్రకారము చేస్తాము" –ఎలెన్ జి వైట్ యుగయుగాల ఆకాంక్షపుట 324.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పైన పేర్కొనిన ఎలెన్ జి వైట్ యొక్క వర్తమానమును చదువుడి. ప్రపంచ వ్యాప్తముగా జరుగుచున్న యుద్ధములో రెండే రెండు పక్షములున్నవి. అవి మంచికిని చెడుకును మధ్య జరుగుచున్న యుద్ధమది. యేసును ఎన్నుకోపోతే సాతాను పక్షాన ఉంటాము (లూకా 11:23) ఈ అభిప్రాయము మనకు ఇష్టముండకపోవచ్చును. నీవెందుకు నీ హృదయమును యేసుకు సమర్పించుకోవాలని బైబిలు సత్యము బోధించుచున్నది? నీవు స్వచ్ఛందముగా ఆ పనిని చేయుట ఎందుకు ప్రాముఖ్యము?
2. ప్రకటన 14:14–16 చదువుడి. యేసు పరలోకమునకు ఆరోహణమైన తరువాత పరిశుద్ధాత్మను క్రైస్తవ సంఘము మీదికి దేవుడు క్రుమ్మరించెను. సంఘము ఎదిగి విస్తరించునట్లు పరిశుద్ధాత్మ సహాయపడెను. ఆ కాలమును తొలకరి వర్షము అని పిలువబడెను. అయితే కడవరి కాలములో దేవుడు సంఘము మీద పరిశుద్ధాత్మను క్రుమ్మరించును. దానిని కడవరి వర్షము అని పిలిచిరి. భూమి మీద సంఘము దేవుని పనిని పూర్తి చేయుటకు పరిశుద్ధాత్మ సహాయపడును. ఈ బైబిలు సత్యమును ప్రకటన 14:12 ఏవిధంగా చూపిస్తుంది?

❋✶❋

SEVENTH - DAY
ADVENTIST
CHURCH



SUBHAVAARTHA
TELEVISION

**బైబిల్ అంటే... కేవలం ఒక మతానికి లేదా ఒక విశ్వాసానికి పరిమితమైన గ్రంథం కాదు.**

**ఈ క్రింది వర్తమానములు శుభవార్త ఛానల్ లో వీక్షించండి ! ఆశీర్వాదాలు పొందండి !!**

పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారిచే


**“లేఖనాలు పరిశోధించుడి” కార్యక్రమము**

ప్రతి సోమవారం : సా॥ గం॥ 7.30 ని॥ల నుండి గం॥ 8.30 ని॥ల వరకు

సెల్ : 09444448864

SUBHAVAARTHA TELEVISION

YouTube @PR.SHADRACHSAMUEL



పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారు



పాస్టర్ జి. ఎలిషారావు గారు

## “దేవుని నిజమైన వెలుగు”

కార్యక్రమము ప్రతి శనివారం

ఉ॥ 7 గం॥ల నుండి ఉ॥ 7.30 గం॥ల వరకు

పాస్టర్ జి. ఎలిషారావు గారు, సెల్ : 94917 08701



డా॥ శరత్ బాబు గారు

డా॥ శరత్ బాబు గారిచే **“కడవరి కాలం”** కార్యక్రమము

ప్రతి సోమవారం : సా॥ 6 గం॥ల నుండి 6.30 ని॥ల వరకు

ప్రతి శుక్రవారం : (తెల్లవారుఝామున) ఉ॥ 2.30 ని॥ల నుండి 3 గం॥ల వరకు

సెల్ : 080 - 55259395

YouTube @Dr Sarath Babu

SUBHAVAARTHA TELEVISION

**పై వర్తమానములు శుభవార్త టెలివిజన్ ఛానల్ లో వీక్షించండి ! ఆశీర్వాదాలు పొందండి !!**



పాస్టర్ జి. ఎలిషారావు గారు

## GOD'S TRUE LIGHT

(English With Hindi Translation)

**SUBHSANDESH TELEVISION**

*Every Thursday Morning 6:30 - 7:00*

**Pr. G. ELISHARAO, Cell : 94917 08701**

# THE ADVENT CRY

**Media Ministry - YouTube Channel**

**Guntur Section Of SDA**



పైన పేర్కొనిన ఛానల్ నందు కడవరి సంఘ వర్తమానములు మరియు
ఎడ్వెంటిస్ట్ సంఘ సిద్ధాంతముల ప్రసార కార్యక్రమము ఏర్పాటు చేయబడినది
మరిన్ని వివరములకు మరియు ప్రార్థన విన్నపములు

**ఎస్. సంజయ్ కుమార్**

SUBSCRIBED

సెల్ : 8179528336, 9618370378



పాస్టర్ పి. విల్బర్ట్ గారు